మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

# మనం
జనంకోసం అక్షర యజ్ఞం...

## ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలు

సోమవారం | 23 | మార్చి | 2026 పేజీలు : 12


2వ పేజీలో

## నేడు పీజీఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ రద్దు

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్


8వ పేజీలో

అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను

## మంత్రులుతో కలిసి పరిశీలించిన ఎం.పీ


5వ పేజీలో

## కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



2వ పేజీలో

## కీర్తి ప్రతిష్ట లే ప్రతి ఒక్కరికి శాశ్వతం

- నిష్ణాతులకు విశ్వగురు అవార్డుల ప్రధానం


2వ పేజీలో

## విశాఖ ఉక్కుపై దుష్ప్రచారం : మంత్రి భూపతిరాజు


2వ పేజీలో

## సేవామూర్తులకు సేవారత్న పురస్కారాలు ప్రధానం

- కీర్తిశేషులు డబ్బీరు రవికుమార్ సేవలకు గుర్తింపు


2వ పేజీలో

## కేంద్ర ఉక్కు మంత్రిని కలిసిన పల్లా

- స్టీల్ ప్లాంట్ సమస్యలపై సమగ్ర చర్చలు..సానుకూలంగా స్పందించిన ఉక్కుమంత్రి

# కీర్తి ప్రతిష్ట లే ప్రతి ఒక్కరికి శాశ్వతం

ఒకటి తరువాయి

విశాఖపట్నం / జగదాంబ , మార్చి 22 ( మనం న్యూస్ ) : సమాజంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ వారి పరిధి మేరకు విశ్వవ్యాప్తంగా సేవలు అందించి దేశ ప్రగతికి సోపానముగా నిలవాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి అన్నారు. ఆదివారం హోటల్ దసపల్లలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు నిష్ణాతులకు ఉగాది పర్వదిన సందర్భంగా విశ్వ గురు అవార్డులను అతిథిలు చేతుల మీదుగా ప్రధానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో కీర్తి ప్రతిష్టలు శాశ్వతంగా నిలుస్తాయన్నారు. ప్రతిరోజు ఒక్కరు. ఒక్కరికైనా సహాయం అందించగలిగినప్పుడు దేశవ్యాప్తంగా అది ఎంతోమందికి ఆపన్న హస్తంగా మారుతుందన్నారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తూ ఎంతోమందికి సహాయ పడుతున్న నిష్ణాతులను ఎంపిక చేసి వారందరినీ సత్కరించుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ వేర్వేరు రంగాల్లో నిరంతరం సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి చేదోడు వాదోడుగా నిలిచే సేవకులతో తాను పురస్కారం స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గౌరవ అతిథిలు ఐ ఆర్ ఎస్ కస్టమ్స్ అధికారి రవిశంకర్ మలిశెట్టి. తుమ్మిడి బ్రదర్స్ అధినేత తుమ్మడి రామ్ కుమార్ లు మాట్లాడుతూ నిరంతరం సమాజానికి సేవలందిస్తున్న అవార్డు గ్రహీతలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండి ఇతరులకు సహాయ పడితే అది దేశ ప్రగతికి తోడ్పడుతుందన్నారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ సీఈవో డాక్టర్ సత్యవోలు రాంబాబు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అత్యున్నతమైన సేవకులకు విశ్వగురు అవార్డ్స్ ప్రతి ఏటా అందజేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా నిజమైన సేవకులు ఎక్కడ ఉన్నారో అటువంటివారిని తమ సంస్థ సభ్యులు ద్వారా గుర్తించి అవార్డులు అందజేస్తున్నామన్నారు. తమ సంస్థ అవార్డులు స్వీకరించిన ఎంతోమంది సేవకులు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న పద్మశ్రీ .పద్మ విభూషణ్ అవార్డులు కూడా స్వీకరించారన్నారు. నిజమైన సేవకులను గుర్తించడమే తమ సంస్థ ఏకైక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్

# కేంద్ర ఉక్కు మంత్రిని కలిసిన పల్లా

ఒకటి తరువాయి

విశాఖపట్నం , మార్చి 22 ( మనం న్యూస్ ) : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి, స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన పలు కీలక సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా ఉక్కునగరంలోని విమల విద్యాలయం మూసివేతపై పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, వీటిని కొనసాగింపులేక పాఠశాలను ఆకస్మికంగా నిలిపివేయడం వల్ల ఉపాధ్యాయులు, సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు కూడా అనిశ్చితిలో పడిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతను కాపాడడంతో పాటు బకాయి జీతాలను తక్షణం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే విధంగా RINL కోసం భూములు సమర్పించిన స్థానికులైన కార్డు హోల్డర్ల సమస్యలను ప్రాముఖ్యంగా ప్రస్తావిస్తూ, పరిపాలనా అడ్డంకుల కారణంగా వారికి ఉద్యోగావకాశాలు దూరమవుతున్న పరిస్థితిని వివరించారు. ఈ అన్యాయాన్ని వెంటనే సరిదిద్దుతూ, సంబంధిత పరిమితులను తొలగించి, స్థానికులకు కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గాజువాక మండలం సనివాడ గ్రామం -స్టీల్ ప్లాంట్ మధ్య కొనసాగుతున్న భూవివాదంపై కూడా పల్లా దృష్టి సారిస్తూ, సంయుక్త సర్వేలో గుర్తించిన భూములను పునరావాస అవసరాలకు వినియోగించి, ఆలయం, లైబ్రరీ వంటి సామూహిక సదుపాయాల ఏర్పాటుతో గ్రామస్తులకు న్యాయం చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి తెలియజేశారు.

పల్లా గారు ప్రతిపాదించిన ప్రతీ అంశంపై కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డి. కుమారస్వామి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలే మా అజెండా... పరిష్కారమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యలను కేంద్ర స్థాయికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారాలు సాధించడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# సేవామూర్తులకు సేవారత్న పురస్కారాలు ప్రధానం

ఒకటి తరువాయి

విశాఖపట్నం , మార్చి 22 ( మనం న్యూస్ ) : సమాజ సేవలో అంకితభావంతో నిలిచిన అమర సేవామూర్తులను స్మరించుకుంటూ కీర్తిశేషులు అమ్మాజమ్మ సూర్య ప్రకాశ్ రావు స్మారక ధార్మిక సేవా సంస్థ మరియు సేవారత్న పురస్కార కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సేవారత్న పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం విశాఖపట్నం రామనగర్‌లోని సభాగృహంలో వైభవంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.ఎన్.కే మహంతి, అధ్యక్షులు కే. అనూష పట్నాయక్, ఉపాధ్యక్షులు కే. అమృత పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత స్వరకర్త, నేపథ్య గాయకుడు, చిత్ర దర్శకుడు ఆర్.పీ. పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలను అందజేశారు.

ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు రాజశేఖర్, కె.వి.ఎస్. నాగేశ్వరరావు, ఎన్. గజపతిరావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నీతి, నిజాయితీ, నిస్వార్థ సేవలతో సమాజంలో ఆదర్శంగా నిలిచిన ప్రముఖ పాత్రికేయుడు, శిష్టకర్ణ కమ్యూనిటీ నాయకుడు కీర్తిశేషులు డబ్బీరు రవికుమార్ సేవలను కొనియాడుతూ సేవారత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. ఈ పురస్కారాన్ని ఆయన తరఫున ఆనందపురం పాత్రికేయ సంఘ అధ్యక్షుడు డబ్బీరు విజయ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం, పంచాంగం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు రవికుమార్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురస్కార కమిటీ ప్రతినిధులు దధిరావు హరినాథ్, కె. శివప్రసాదరావు, ప్రసాదరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో సేవాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవామూర్తుల సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# విశాఖ ఉక్కుపై దుష్ప్రచారం : మంత్రి భూపతిరాజు

ఒకటి తరువాయి

విశాఖపట్నం , మార్చి 22 ( మనం న్యూస్ ) : విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరిస్తారనే దుష్ప్రచారాన్ని ఖండించాలని, కేంద్ర ప్రభుత్వం ప్లాంటు అభివృద్ధికి రూ. 11,500 కోట్లు మంజూరు చేసిందని, ఆ మొత్తంతో గత మూడు నెలల్లో ప్లాంటు లాభాల బాట పట్టిందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. ద్వారకానగర్ బీవీకే కళాశాలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎంఎం ఎన్ పరశురామరాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణపై కొన్నిపార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లాలో అర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంటు రూ. 1,35,964 కోట్ల వ్యయంతో నిర్మించి, సుమారు 50 వేలపైగా ఉద్యోగావకాశాలు కల్పిస్తుందన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో తగినన్ని సీట్లు డిమాండ్ చేసేలా బీజేపీ కార్యకర్తలు పార్టీని పటిష్ట పరచాలన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సూత్రాన్ని ఆచరణలో పెట్టాలన్నారు. ఉత్తర ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ కార్యకర్తలు శిక్షణను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బుద్ధ లక్ష్మీనారాయణ, సుహాసిని ఆనంద్, విజయనందరెడ్డి, కేశవకాంత్, సురేష్‌బాబు, పుట్ట గంగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి సోమవారం విశాఖ స్టీల్‌ప్లాంటుకు రానున్నారు. విశాఖ పర్యటనలో భాగంగా ఉదయం ప్లాంటులో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కొన్ని కార్మిక సంఘాలు, వివిధ అసోసియేషన్లతో సమావేశమవుతారు. సమావేశానికి హాజరుకావాలని కార్మిక సంఘాలు, అసోసియేషన్లకు యాజమాన్యం ఇప్పటికే సమాచారం ఇచ్చింది.

# నేడు పీజీఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ రద్దు

ఒకటి తరువాయి

అనకాపల్లి , మార్చి 22 ( మనం న్యూస్ ) : నేడు సోమవారం కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయిల లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవిన్యూ క్లినిక్ ల కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు 23 వ తేది సోమవారం నక్కపల్లి మండలంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి జరగనున్న భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్న నేపథ్యంలో శంకుస్థాపన ఏర్పాట్ల పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమై ఉన్నందున నేడు సోమవారం కలెక్టరేట్ లో జరగాల్సిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ల ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం యథావిధిగా పీజీఆరెస్, రెవెన్యూ క్లినిక్ ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాన్సర్ నిర్ధారణ కు కాండక్ట్ పరికరం

**భీమునిపట్నం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** కాన్సర్ ఉందా లేదో తెలుసుకోవడానికి, దాని నిర్ధారణకు తాను తయారు చేసిన కాండక్ట్ అనే పరికరం ఎంతో ఉపయోగ పడుతుందని ఈ పరిశోధన చేసిన గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డా. పాద్రంకి శాంతి లత పేర్కొన్నారు. తన పరిశోధనకు సంబంధించిన వార్త కథనం లో ఈ పరికరం టాటా హాస్పిటల్స్‌లో క్యాన్సర్ నిర్ధారణ కోసం ఉపయోగిస్తున్నట్లు పేర్కొనబడిన విషయం వాస్తవం కాదని ఆమె తెలిపారు. అటు వంటి సమాచారం తాను ఇవ్వలేదని, ప్రస్తుతం తన పరిశోధనలో అభివృద్ధి చేసిన బయోసెన్సర్ పరికరం ఇంకా పరిశోధనా దశలో ఉండి, ఏ హాస్పిటల్‌లోనూ క్లినికల్ వినియోగంలో లేదని స్పష్టం చేశారు. టాటా హాస్పిటల్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో నాకు ఉన్న వృత్తిపరమైన గౌరవం మరియు విశ్వాసాన్ని నేను ఎంతో విలువైనదిగా భావిస్తున్నానని చెప్పారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చోడవరం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** మార్చి 22, ప్రభుత్వ పెన్షనర్లు చోడవరం తాలూకా యూనిట్, వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్లబ్ భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 40 మంది సీనియర్ సిటిజన్స్ కు కంటి, షుగర్, బి.పి ల వంటి పరీక్షలతో తోపాటు ప్యాకేజీ పరీక్షలను విశాఖ నుంచి వచ్చిన వైద్యులు చేశారు. అనంతరం ఫిజియో థెరపీ పై అవగాహన కల్పిస్తూ డా. ఒరుగంటి చైత్ర మాట్లాడారు. దేవ నాంద్, సూరిబాబు, రాజశేఖర్, రమణ, దేముడు, పాల్గొన్నారు. ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు వి.చిన బాబు , కార్యదర్శి బి. దక్షిణ మూర్తి, వాకర్ ఫ్రెండ్ క్లబ్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ ఓ. రాంబాబు, ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, హెల్త్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గౌరీపట్నం గ్రామంలో హెల్ప్ ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి, గౌరి యూత్ మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్య ంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి రోగులు తరలివచ్చారు. శిబిరంలో సుమారు 80 మందికి రెటీనా స్క్రీనింగ్ అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో తీవ్రమైన రెటీనా సమస్యలతో బాధపడుతున్న 25 మందిని శస్త్రచికిత్స కోసం నిపుణులైన వైద్యులు ఎంపిక చేశారు. ఎంపికైన 25 మందిని తదుపరి చికిత్స నిమిత్తం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించి, అక్కడ వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేసేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా సాయిలక్ష్మి నర్సింగ్ హోమ్ ఆర్థోపెడిక్ డాక్టర్లు డా. బండారు సత్యనారాయణ, డా. బండారు రుషికేశ్, సీనియర్ న్యాయవాది కాంగ్రెస్ నేత దేవిడ్, శరగడం సిమ్మ నాయుడు ఎన్.జి.ఓ పోలిమేర రాము, హెచ్.హెచ్.ఎస్.వి. ఫౌండర్ అధ్యక్షులు అబోతు రమణ, గ్రామ సర్పంచ్ కోన లక్ష్మీ చంద్రరావు, ఎంపీటీసీ జగన్నాథరావు, శంకర ఫౌండేషన్ క్యాంప్ కో ఆర్డినేటర్స్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతి పట్నాయక్ కు ఘన సత్కారం



**తగరపువలస,, మార్చి 21 ( మనం న్యూస్ ) :** పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత గౌరవం ఉంటుందని మరోసారి నిరూపితమైంది. ఉన్నత విద్యావంతురాలై ఉండి కూడా కటుంబ బాధ్యతలు నెరవేరుస్తూ, మరో పక్క పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ సేవలను పార్టీ మహిళా ప్రజా ప్రతినిధులు గుర్తించి ఘనంగా సత్కరించారు. తగరపువలసలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ ప్రచార కమిటీ ఉపాధ్యక్షురాలు ముదుండి రాజేశ్వరి, రాష్ట్ర అంగన్వాడీ విభాగం ఉపాధ్యక్షురాలు పిల్లా సుజాత దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి, దైవ చిత్రపటాలను బహూకరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ.. వైసీపీ ఒక కుటుంబమని, క్రమశిక్షణతో పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఖచ్చితంగా ఉంటుందని పేర్కొన్నారు.

భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు నాయకత్వంలో ఆయన ఇస్తున్న భరోసాతో మరింత బాధ్యతగా పనిచేస్తానని వారు స్పష్టం చేశారు. అధిష్టానం అప్పగించిన ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు.

# కొత్త రోడ్డుతో బుడత వలస ప్రజలు ఆనందం



**లావేరు , మార్చి 21 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రావడంతో ఈ గ్రామానికి మా హార్దక దశ పట్టిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం ఎంపీటీసీ ముల్లు సాయికుమార్ మాట్లాడుతూ స్కూలు పిల్లలు మోడల్ స్కూల్ కి వెళ్లాలంటే చాలా కిలో మీటర్ల దూరం నుంచి వెళ్లడం జరుగుతుంది తెలిపారు అదేవిధంగా బుడత వలస గ్రామం నుంచి రౌతు పేట తామాడ నేతేరు లక్ష్మీపురం గ్రామాలకు రహదారి చాలా ఉపయోగపడిందని చెప్పారు అలాగే ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి రహదారులు వేసి ప్రజలకు చాలా మంచి పని చేసిందని తెలిపారు గతంలో ఏ ప్రభుత్వం చేయలేని కొత్త రోడ్లను తెలుగుదేశం ప్రభుత్వం వేసింది అని చెప్పారు ప్రజలు రాకపోకలకు వ్యవసాయ మార్కెటింగ్ కు ఎంతగానో రోడ్లు ఉపయోగపడు ఉన్నాయని తెలిపారు ఆయనతో పాటు గ్రామస్తులు సర్పంచు రౌతు సురేంద్ర నాయకులు రౌతు రాఘవ రౌతు పెంట నాయుడు కింతలి తేజేశ్వరరావు ముళ్ళు శ్రీనివాసరావు రౌతు గొల్ల రౌతు సీత నాయుడు రౌతు గోవిందా తదితర గ్రామ ప్రజలు కొత్త రోడ్డు వేసినందుకు ఆనందం చెందారు




# ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు పి.వి.ఎం నాగజ్యోతి ఎంపిక

**చోడవరం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** హర్యానా రాష్ట్రం సోనిపట్ లో ఆదివారం నాచురల్ స్ట్రాంగ్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిపిసి ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలక సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవర్ లిఫ్టర్ పి.వి.ఎం నాగజ్యోతి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రపంచ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.దీంతో ఆమె అక్టోబర్ 19 నుండి 25 వరకు పోలాండ్ దేశంలోని పబియనీస్ నగరంలో జరగనున్న ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. పి.వి.ఎం నాగజ్యోతి సాధించిన ఈ విజయంపై క్రీడా ప్రముఖులు, సహచరులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలియజేశారు. ప్రపంచ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# ఉత్తమ సేవలకు సేవా పురస్కారం

**చోడవరం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** సుదీర్ఘకాలంగా చోడవరం , కశింకోట గ్రూప్ దేవాలయాల దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారిగా పనిచేస్తూ ఉత్తమ అధికారిగా పేరొందిన ఎస్వి. వి. వి. సత్యనారాయణమూర్తికి ఉత్తమ సేవ ఉగాది పురస్కార అవార్డు లభించింది. మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు ఆదివారం విశాఖ ప్రెస్ క్లబ్లో జరిగిన కార్యక్రమంలో ఈ జీవిత సాఫల్య పురస్కార అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఇది దైవ సంకల్పమని భగవంతుని చేస్తున్న సేవకు ఆశీర్వచనమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నాగోతి నరసింహ కు ఘన నివాళి



**ఆనందపురం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం పాలవలస పంచాయతీ మెట్ట మీద పాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నాగోతి నరసింహ స్వగృహంలో కన్నుమూశారు. ఆయన మరణవార్త స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

ఈ విషయం తెలిసిన వెంటనే విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గ్రామానికి చేరుకుని, నరసింహ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరసింహ గ్రామాభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన నాయకుడని కొనియాడారు. వారి మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గానికి చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు డయల్ యువర్ సీఎండి




**విశాఖపట్నం , మార్చి 21 ( మనం న్యూస్ ) :** ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వినియోగదారుల విద్యుత్ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి కార్యక్రమం నిర్వహించబడుతోందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం లోప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకువిద్యుత్ అంతరాయాలు, వోల్టేజ్ సమస్యలు, కొత్త సర్వీస్ కనెక్షన్ జాప్యం, విద్యుత్ పునరుద్ధరణ, ట్రాన్స్ఫార్మర్ మార్పిడి వంటి అంశాలను నేరుగా సీఎండి దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఇదన్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ సీఎం డి కోరారు

# ఎదురెదురుగా ఢీకొన్న ద్విచక్రవాహనాలు ఇద్దరికి తీవ్ర గాయాలు

**చింతపల్లి, మార్చి 21 ( మనం న్యూస్ ) :** చింతపల్లి కి సమీపంలోని చిన్నగెడ్డ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం, నర్సీపట్నం నుంచి చింతపల్లి వైపు వస్తున్న ప్రవీణ్ కుమార్, లక్ష్మి ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం, చింతపల్లి నుంచి నర్సీపట్నం వైపు వెళ్తున్న పూసర్ల కిరణ్ కుమార్ ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లక్ష్మి, కిరణ్ కుమార్ తీవ్ర గాయాలు పాలవగా, ప్రవీణ్ కుమార్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు వెంటనే చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు.

# జగన్మోహినికి ఉత్తమ సేవా పురస్కారం



**భీమునిపట్నం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** భీమునిపట్నంకు చెందిన వైబ్రేంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ విజయనగరం జిల్లా సమన్వయకర్త నాగిరెడ్డి జగన్మోహి నిని బాలలకు నైతిక విలువలు, సంస్కారవంతమైన విద్యను అందించడం, యువతకు మాదక ద్రవ్యాల నిరోధానికి అవగాహన, మహిళలకు స్వావలంబన సాధికారత కోసం శిక్షణలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నందుకు మాతృభూమి సేవా సంఘం ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందించి సత్కరించారు. ఆదివారం ఉదయం విజయనగరం కణపాక యూత్ హాస్టల్లో జరిగిన మాతృభూమి సేవా సంఘం ప్రథమ వార్షి కోత్సవ వేడుకల్లో అతిథులుగా హాజరైన రాష్ట్ర లోక్ సత్తా అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ, ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మమ్ముల తిరుపతి రావు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరిశర్ల క్రిష్ణమూర్తి నాయుడు, బొబ్బిలి ఉవ ఖజానాధికారి సామాజిక సేవా కార్యకర్త పి.వి.పద్మనాభం, వైడిఓ నెట్ వర్క్ సిఈఓ చల్ల క్రిష్ణ చేతుల మీదుగా ప్రశాంసాపత్రం, మెమొంటో అందించి దుశ్శా లువతో సత్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఇప్పలవలస గోపాల రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వి.కనకాచారి, కోశాధికారి తాడేపల్లి నాగేశ్వరరావు, జాగరవు ఈశ్వర ప్రసాద్, దవడ కొండబాబు, నగేష్, అలకరాజు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా, సాగు చేస్తే ఉపేక్షించేది లేదు : పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సురేష్



**దుంబ్రిగుడ, మార్చి 21 ( మనం న్యూస్ ) :** గంజాయి సాగు చేయడంతో పాటుగా రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని దుంబ్రిగుడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సురేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మండలంలోని పెదపాడు, కొర్రా గ్రామాల్లో ఆదివారం ఏపి ఎస్పీ సిబ్బందితో కలిసి సిఎస్ఐ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న కుటుంబాలను తనిఖీలు చేపట్టారు. అంతే కాకుండా పాత గంజాయి నేరస్థుల ఇళ్లకు తనిఖీలు చేపట్టారు. అలాగే ఈ తనిఖీల్లో ఎటువంటి పత్రాలు లేని రెండు ద్వి చక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలతో ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ గంజాయి సాగు చేయడమే కాకుండా రవాణా చేయడం కూడా నేరమని అన్నారు. ఎవరైనా అటువంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. అంతే కాకుండా వారిపై పిడి యాక్ట్ కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# వైఎస్ఆర్సిపి నాలుగు గ్రామాల్లో యువకులకు వాలీబాల్ కిట్లు పంపిణీ



**రాజవొమ్మంగి, మార్చి 21 ( మనం న్యూస్ ) :** మండలంలో గల నాలుగు గ్రామాల్లో యువకులకు వాలీబాల్ కిట్లను వైస్సార్సీపీ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆద్య రమేష్ పంపిణీ చేశారు. అమీనాబాద్, కరుదేవపాలెం, మంగంపాడు, బలిజిపాడు గ్రామాల్లో యువకులకు ఆట వస్తువులను ఇవ్వడం జరిగిందని రమేష్ అన్నారు.

ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వారి సూచనలతో యువత చెడు మార్గాలు వైపు వెళ్లకుండా క్రీడలపై దృష్టి సారించాలనే లక్ష్యంతో గ్రామీణ ఆట వస్తువులను ఇచ్చినట్లు రమేష్ వివరించారు. రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ కొంగర. మురళీకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచ్ తొంటా ఆదిరాజు నాయకులు, మాదాసు. అబ్బు, నెల్లూరి. మాణిక్యాలరావు,మండలవైస్సార్సీపీ గ్రీవెన్స్ అధ్యక్షులు కూంట్రు. అర్జున్, ముంగారి నాని, బుడమ చంటిబాబు, కోసూరి వెంకటేశ్వర్లు, కె.నాగేంద్ర, బోనేం నరేంద్ర యువకులు పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ఆద్య రమేష్ కు పలువురు అభినందించారు.

# కార్డు రహిత నగదు ఉపసంహరణకు శ్రీకారం!!



**- మొబైల్ ఫోన్‌తోనే డబ్బు**
**- బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పు**

**ఆనందపురం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** బ్యాంకింగ్ వ్యవస్థలో సరికొత్త యుగానికి నాంది పలుకుతూ, కార్డు అవసరం లేకుండానే నగదు ఉపసంహరించుకునే వినూత్న సదుపాయం ప్రారంభమైంది. ఇకపై ప్రజలు తమ మొబైల్ ఫోన్ సహాయంతోనే ఏటీఎం యంత్రాల నుంచి సులభంగా నగదు పొందగలరు. ఈ పరిణామం డిజిటల్ సేవల విస్తరణలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.ఇప్పటివరకు నగదు ఉపసంహరణ కోసం బ్యాంకు కార్డు తప్పనిసరి. అయితే అనేక సందర్భాల్లో కార్డు మర్చిపోవడం, పోగొట్టుకోవడం, లేదా యంత్రాల్లో ఇరుక్కుపోవడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేశాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా కార్డు రహిత నగదు ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు.ఈ విధానంలో యంత్రపు తెరపై కనిపించే సంకేత చిహ్నాన్ని మొబైల్‌లోని చెల్లింపు అనువర్తనంతో స్కాన్ చేసి, గుప్తసంఖ్య నమోదు చేయడం ద్వారా నగదు పొందవచ్చు. ఇది వేగవంతమైనదే కాకుండా, భద్రత పరంగా కూడా విశ్వసనీయమైనదిగా నిపుణులు పేర్కొంటున్నారు.నగదు ఉపసంహరణ విధానం ఇలా ఉంది.మొదట ఏటీఎం యంత్రంలో నగదు ఉపసంహరణ ఎంపికను ఎంచుకోవాలి. ఆపై కావలసిన మొత్తాన్ని నమోదు చేయాలి. వెంటనే తెరపై సంకేత చిహ్నాం కనిపిస్తుంది. దాన్ని మొబైల్ చెల్లింపు అనువర్తనంతో స్కాన్ చేసి, గుప్తసంఖ్య నమోదు చేస్తే నగదు బయటకు వస్తుంది.లఈ సదుపాయం వల్ల కార్డు తీసుకెళ్లాల్సిన అవసరం పూర్తిగా తగ్గిపోతుంది. కార్డు ఆధారిత మోసాలకు అడ్డుకట్ట పడుతుంది. వేర్వేరు గుప్తసంఖ్యల గందరగోళం లేకుండా ఒకే గుప్తసంఖ్యతో సేవలు పొందే సౌలభ్యం కలుగుతుంది. అలాగే అత్యవసర సమయాల్లో కూడా సులభంగా నగదు పొందే వీలు ఉంటుంది.ప్రస్తుతం ఒక్కసారి నగదు ఉపసంహరణకు రూ.10,000 వరకు పరిమితి విధించారు. భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధాన బ్యాంకులు ఇప్పటికే కొంతమంది ఏటీఎంలలో ఈ సదుపాయాన్ని ప్రారంభించగా, త్వరలోనే అన్ని ప్రాంతాలకు విస్తరించనుంది.డిజిటల్ భారత్ దిశగా దేశం మరొక దృఢమైన అడుగు వేసిందని, భవిష్యత్తులో నగదు వినియోగ విధానంలో పెద్ద మార్పులకు ఇది దారితీస్తుందని నిపుణులు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు దిశానిర్దేశంతో అభివృద్ధి వేగం,సమన్వయంతో ముందుకు సాగాలి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు





**విశాఖపట్నం, మార్చి 22 ( మనం న్యూస్ ):** గాజువాక శాసన సభ్యులు,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కూటమి నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యాల సాధనపై నాయకులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పరిపాలనా అనుభవం, సంకల్ప బలం వల్ల రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని పేర్కొన్నారు. సంక్షేమం –అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను గ్రామ స్థాయి వరకు చేర్చాలంటే అన్ని భాగస్వామ్య పక్షాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రతి నాయకుడు బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు .రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కూటమి నాయకులు కృషి చేయాలని పల్లా స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకా శాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి వంటి అంశాల్లో కూటమి ప్రభుత్వం తీసుకుం టున్న నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రజలు కూటమిపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అని పల్లా తెలిపారు. పార్టీ శ్రేయస్సే ప్రథమం అనే భావనతో క్రమశిక్షణతో పనిచేస్తూ, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా తమ పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న కార్పొరేటర్లను పల్లా శ్రీనివాసరావు సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ప్రజల కోసం చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, స్థానిక సమస్యల పరిష్కారంలో వారు చూపిన నిబద్ధత అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీకి, ప్రజలకు సేవలందిస్తూ ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ నేత సిద్ధార్థ మృతి..కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా



**- పార్టీ కోసం నిబద్ధతగా పనిచేసిన నేతకు ఘన నివాళి**
**- తెదేపాకు తీరని లోటు... సిద్ధార్థకు ఎమ్మెల్యే శిరీషాదేవి కన్నీటి నివాళి**

**చింతూరు, వీఆర్ పురం , మార్చి 21 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసిన రంపచోడవరం నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ అకాల మరణం పార్టీకి తీరని లోటని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. విఆర్ పురం మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు కుమారుడు సిద్ధార్థ శనివారం ఆకస్మికంగా మృతి చెందడంతో, ఆదివారం ఎమ్మెల్యే శిరీషాదేవి ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహంపై పుష్పమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధలు పంచుకునే ప్రయత్నం చేశారు. సిద్ధార్థ మృతి కేవలం ఒక కుటుంబానికే కాదు, మొత్తం తెదేపా కుటుంబానికి పెద్ద లోటని ఆమె భావోద్వేగంతో తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, కష్టపడి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యకర్త స్థాయి నుండి మండలంలో అనేక పదవులు చేపట్టి ఇప్పుడు నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షుడిగా ఎదిగిన విధానం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తెలియజేశారు. ఈ దురదృష్టకర సమయంలో సిద్ధార్థ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని, తాను కూడా వ్యక్తిగతంగా కూడా ఈ కుటుంబానికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే శిరీషాదేవి హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల బాధను చూసి ఆమె కూడా భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు గడుసుల రంజిత్ కుమార్ తోపాటు మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమా మహేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జిల్లా రైతు విభాగం నాయకులు ఇంటి భాస్కరరావు, రసూల్, బట్టు భాస్కరరావు, మడకం చిన్ని తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

### ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 22 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతా యని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేయ వచ్చని తెలిపారు .అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, వెబ్‌సైట్‌ను వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు ఆయా శాఖలకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్ష ఉంటుందని, సంబంధిత నివేదికలతో అధికారులు నిర్ణీత సమయానికి రావాలని ఆ ప్రకటన లో తెలిపారు.

# నేడు వైసీపీ అత్యవసర సమావేశం

**- అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం**



**అరకులోయ , మార్చి 21 ( మనం న్యూస్ ) :** అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నామని, 23-మార్చి-2026 (సోమవారం) ఉదయం 10:00 గంటల కు అరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం" "ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి " ఆధ్వర్యంలో జరగనుందనీ అరకులోయ వైసిపి నేతలు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అతిథులుగా అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు,అరకు పార్లమెంట్ పార్టీ పరిశీలకులు చింతలపూడి వెంకటరమణ,అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బాణాల శ్రీనివాస్, అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజ రాణి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, శాసన మండలి సభ్యులు కుంభ రవిబాబు,వైసిపి పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు చెట్టి ఫాల్గుణ ,మండల పార్టీ అధ్యక్షులు, ఎస్టీ సెల్ మండల, పంచాయతీ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శు లు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర జిల్లా స్థాయి ప్రతి నిధులు, జెడ్పీటీసీలు, ఎంపీ పీలు, ఎంపీటీసీలు, సర్పం చులు, పార్టీ నాయకులు, కార్య కర్తలు,మండల పార్టీ అధ్యక్షుల సారధ్యంలో అందరూ తప్పక హాజరు కావాలని ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# భారతీయుల్లో జాతీయ భావాన్ని పెంచాలి





**ఆనందపురం, మార్చి 21 ( మనం న్యూస్ ):** దేశానికి స్వాతంత్ర్యం ఎలా పోయిందో అన్న ఆలోచన నుంచే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ జన్మించిందని ఆంధ్ర రాష్ట్ర ప్రాంత సేవా ప్రముఖ కేశవయ్య అన్నారు. ఆదివారం ఆనందపురం గాయత్రి డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానం లో ఆర్ఎస్ఎస్ ఉగాది ఉత్సవం నిర్వహించారు. ఈ మేరకు స్వయం సేవకులు ఆనందపురం కూడలి, బంటుబిల్లి వారి కల్లాల రోడ్డు, వేములవలస గ్రామాల్లో పద సంచలనం (రూట్ మార్చ్) చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశవయ్య మాట్లాడుతూ రత్న రాశులతో పాడి పంటలతో తులతూగుతున్న భారతదేశాన్ని బానిసత్వంలోకి విదేశీయులు నెట్టాయన్నారు. దేశంలో ఉన్నటువంటి హిందువులని కులం, గోత్రం పేరిట విడదీసి హిందూ సమాజంలో అస్తిత్వాన్ని నెలకొల్పారన్నారు. జాతీయ భావంతో భారతీయులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో స్వాతంత్ర్యం తర్వాత అనేక మార్పులు వస్తున్నాయని దీని కారణంగా మన చరిత్రను కొందరు వక్రీకరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశం రెండుగా విడిపోయిన తర్వాత కూడా ఇక్కడ ఉన్నటువంటి మెజార్టీ వర్గానికి ప్రాధాన్యత లేకుండా కుట్ర జరిగిందని పేర్కొన్నారు. ఎప్పటికీ ఏనాటికి భారతీయులంతా ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు హిందువేనని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల్లో ఈ తరం పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. భూమిని రసాయన ఎరువులతో కలుషితం చేశారని పేర్కొన్నారు. నేలతల్లి నేడు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం లోని ఆనందపురం పద్మనాభం భీమిలి మధురవాడ ప్రాంతాల నుంచి స్వయం సేవకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపు పెద్ద అడుగు

# దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్



**ముంచంగిపుట్టు , మార్చి 21 ( మనం న్యూస్ ) :** ఈనెల 23న అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం బంగారయ్య పేటలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో, ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ ఆదివారం ముంచంగిపుట్టు మండలం,లో ప్రజలతో విస్తృతంగా సమావేశలు ఏర్పాటు చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టీల్ ప్లాంటు 2028 నాటికి పూర్తియితే .55వేల నుంచి 60 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని. ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ గా ఈ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని, మొదటి దశలో 20,000 ఉద్యోగాలు తర్వాత ప్రత్యక్షంగా పరోక్షంగా 60,000 ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర పారిశ్రామిక అభివృద్ధిలో ఇది ఒక భారీ పెద్ద మైలురాయన్ని.ఉద్యోగులు, కాంట్రాక్టులు, స్థానిక ఆర్థిక అభివృద్ధి ద్వారా ఇక్కడ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని చేస్తున్నారని. ఇక్కడ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో గిరిజన యువతకు కూడా భారీ ఎత్తున ఉపాధి లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగన్నాథ్, తెలుగు యువత అధ్యక్షులు మజ్జి చిన్ని, మండల సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, పంచాయతీ అధ్యక్షులు మండి మనోజ్ కుమార్. వనుగు నగేష్. పాంగి గోపి చందు. కృష్ణ. పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది - కేఎన్ఆర్



**గాజువాక, మార్చి 21 ( మనం న్యూస్ ) :** గాజువాక ఆటోనగర్ ఒక ప్రైవేటు స్కూల్ లో వెడాకాయ్ కరాటే దు అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడు రాము మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే గ్రేడ్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. గ్రేడ్ టెస్టులో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు బెల్టులు పంపిణీ చేసి అభినందించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మరక్షణకు దోహదపడుతుందని అన్నారు. ప్రతి రోజు ఒక గంట కరాటే నేర్చుకోవడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పొందవచ్చు అని అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నత చదువులు, ఉద్యోగాలు వస్తాయని మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్లు కిషోర్,గోవర్ధన్, అగస్త్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రాముల వారి కళ్యాణానికి గోటి తలంబ్రాలను సిద్ధం చేసిన మహిళలు



**మనం , మార్చి 21 ( మనం న్యూస్ ) :** ఈనెల 26 తేదీన జరిగే శ్రీరామనవమికి అమీనాబాద్ పంచాయితీ ఏ. బి. కాలనీ గ్రామంలో మహిళలు గోటి తలంబ్రాలను సిద్ధం చేసి రామాలయంలో భద్రపర్చారు. గ్రామ రామాలయంలో రెండు రోజులు పాటు కార్యక్రమం జరిగింది. ఉదయాన్నే స్నానం చేసి రామాలయంలో పూజలను చేసి ఆరు కిలోలు వరి దాన్యాన్ని చేతివ్రేళ్ళ గోళ్ళతో ఒలిచి, బియ్యాన్ని సిద్ధం చేశారు. ప్రతీ రోజూ గోటి తలంబ్రాలను ఒక పాత్రలో ఉంచి సీతారాముల విగ్రహాలు వద్ద ఉంచి పూజలను చేశారు రామ నామస్మరణతో గోటి తలంబ్రాలు వలిచే కార్యక్రమం ఆదివారం సాయంత్రంతో పూర్తి అయ్యిందని ఆలయ కమిటీ తెలిపారు. ఈకార్యక్రమానికి పోసిన అప్పనబాబు ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు..

## జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

# భవన నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న ఎస్పీ

**విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి మార్చి 22** జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర లోక్ అదాలత్ చైర్మన్ సీహెచ్.మానవేంద్రనాథ్ రాయ్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం విజయనగరం జిల్లాలోని శృంగవరపుకోట పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణం కొరకు భూమి పూజ చేసారు. కోర్టుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించవచ్చునని జిల్లా ఎస్పీ అన్నారు. న్యాయ వ్యవస్థ సమాజంలో న్యాయం, సమానత్వం మరియు ప్రజల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన న్యాయసేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో కోర్టు భవనం నిర్మించడం చాలా అవసరమని పేర్కొన్నారు. కొత్త కోర్టు భవనం నిర్మాణం పూర్తయ్యిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, పార్వతీపురం ఎస్పీ మాధవ్ రెడ్డి, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కనకలక్ష్మి, జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కమలతోటలో రక్షిత మంచినీటి సంక్షోభం

## పొలంలో బురదనీరు త్రాగి అంటురోగాలబరిన పడుతున్న గిరిజనులు





**అరకులోయ , మార్చి 21 ( మనం న్యూస్ ):** మాదల గ్రామపంచాయితీ కమలతోటలో తాగునీటి సంక్షోభం. గిరిజన గ్రామప్రజలకు బురద నీరే ప్రాణాధారం,కలుషితం నీరు త్రాగి రోగాలబరిన పడుతున్న గ్రామ పంచాయతీ ప్రజలు.వివరాలు ఇలా ఉన్నాయి.అరకులోయ మండలం మారుమూల మాదల గ్రామ పంచాయితీ పరిధి కమలతోట గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చు తోంది .గ్రామంలో సుమారు 46 కుటుంబాలు ఉన్నాయని, 250 జనాభా కలిగిఉన్నమని గ్రామస్తులు తెలిపారు. కలుషితమైన బురద గెడ్డ నీరే తాగాల్సిన దుస్థితి నెలకొందని. ఒరిస్సా సరిహద్దు అంపవల్లి సిమెంట్ ఫ్యాక్టరీ వినియోగించిన కాలుషితం గడ్డనీరు త్రాగటం వల్ల గతంలో గ్రామస్తులు అనారోగ్యంతో రోగాల బారినపడ్డామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని సేవించడం వల్ల అనారోగ్య సమస్యలు పెరిగి, కొందరు మంచానికే పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. మంచినీటి సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. తాగునీటినీ ప్రాథమిక అవసరాన్ని కూడా తీర్చలేకపోతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతి నిధులు మారినా గ్రామానికి శాశ్వత తాగునీటి పరిష్కారం మాత్రం కనిపించకపోవడం ఆశ్చర్యకరం. అభివృద్ధి మాటల్లోనే మిగిలిపోయిం దని ప్రజలు విమ ర్శిస్తున్నారు. అరకులోయ మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో కమలతోట గ్రామం ఉంటుందనీ,రక్షిత మంచినీరు శాఖ అధికారులు స్పందించాలని, విద్యుత్ మోటార్ పంపు ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీరు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తాగునీటి సమస్యపై వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, జిల్లా గృహనిర్మాణం శాఖ అధికారులకు, జిల్లా మంచినీటి శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

# కీర్తి ప్రతిష్ట లే ప్రతి ఒక్కరికి శాశ్వతం,నిష్ణాతులకు విశ్వగురు అవార్డుల ప్రధానం

**జగదాంబ, మార్చి 21 ( మనం న్యూస్ ):** సమాజంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ వారి పరిధి మేరకు విశ్వవ్యాప్తంగా సేవలు అందించి దేశ ప్రగతికి సోపానముగా నిలవాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి అన్నారు.ఆదివారం హోటల్ దసపల్లలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు నిష్ణాతులకు ఉగాది పర్వదిన సందర్భంగా విశ్వ గురు అవార్డులను అతిథిలు చేతుల మీదుగా ప్రధానం చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో కీర్తి ప్రతిష్టలు శాశ్వతంగా నిలుస్తాయన్నారు. ప్రతిరోజు ఒక్కరు. ఒక్కరికైనా సహాయం అందించగలిగినప్పుడు దేశవ్యాప్తంగాఅది ఎంతోమందికి ఆపన్న హస్తంగా మారుతుందన్నారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తూ ఎంతోమందికి సహాయ పడుతున్న నిష్ణాతులను ఎంపిక చేసి వారందరినీ సత్కరించుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు.గౌరవ అతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ వేర్వేరు రంగాల్లో నిరంతరం సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి చేదోడు వాదోడుగా నిలిచే సేవకులతో తాను పురస్కారం స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.గౌరవ అతిథిలు ఐ ఆర్ ఎస్ కస్టమ్స్ అధికారి రవిశంకర్ మలిశెట్టి. తుమ్మిడి బ్రదర్స్ అధినేత తుమ్మడి రామ్ కుమార్ లు మాట్లాడుతూ నిరంతరం సమాజానికి సేవలందిస్తున్న అవార్డు గ్రహీతలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు.ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండి ఇతరులకు సహాయ పడితే అది దేశ ప్రగతికి తోడ్పడుతుందన్నారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ సీఈవో డాక్టర్ సత్యవోలు రాంబాబు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అత్యున్నతమైన సేవకులకు విశ్వగురు అవార్డ్స్ ప్రతి ఏటా అందజేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా నిజమైన సేవకులు ఎక్కడ ఉన్నారో అటువంటివారిని తమ సంస్థ సభ్యులు ద్వారా గుర్తించి అవార్డులు అందజేస్తున్నామన్నారు.తమ సంస్థ అవార్డులు స్వీకరించిన ఎంతోమంది సేవకులు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న పద్మశ్రీ .పద్మ విభూషణ్ అవార్డులు కూడా స్వీకరించా రన్నారు.నిజమైన సేవకులను గుర్తించడమే తమ సంస్థ ఏకైక లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్.రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు. తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు కళాకారులు నటీనటులు ఉన్నతాధికారులు ఇలా ఎంతో మందిని విశ్వగురు అవార్డులతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# చోడవరంశాసనసభ్యులుఇంటింటా ప్రచారం, పిలుపులు



**చోడవరం , మార్చి 22 ( మనం న్యూస్ ):** మార్చి 22, అనకాపల్లి జిల్లా నక్కపల్లి బంగారయ్య పేటలో జరగబోయే,... దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఆర్సెలార్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమం కు ప్రజలను ఆహ్వానించేందుకు చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు పట్టణంలో ఆదివారం ఇంటింటికి తిరిగి, ప్రచారం ... పిలుపులు నిర్వహిస్తున్నారు. అన్నవరం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు హాజరయి, స్టీల్ ప్లాంట్ విశిష్టతలను ప్రజలకు వివరిస్తున్నారు. సీ.ఎం, డిప్యూటీ సీఎం తో పాటు కేంద్ర మంత్రులు పాల్గొననున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ చట్టం కోరుతూ ఆదివాసీ జేఏసీ పిలుపు



**చింతపల్లి, మార్చి 22 ( మనం న్యూస్ ):** షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాల నియామకానికి ప్రత్యేక చట్టం చేయాలని ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేసింది. ఏప్రిల్ 3న పాడేరు లో జరిగే ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర భారీ ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, జిల్లా చైర్మన్ రామరావుదొర పిలుపునిచ్చారు.సమగిరిలో ప్రారంభమైన ఈ యాత్ర 131వ రోజుకు చేరుకుంది. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తున్నామని తెలిపారు. సీఎం ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక ఆదివాసీలకే ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేయాలని కోరారు.ఈ చట్టంలో స్టేట్ కేడర్‌లో 30%, జోనల్ కేడర్‌లో 50%, లోకల్ కేడర్‌లో పూర్తి స్థాయిలో ఆదివాసీలకు ఉద్యోగాలు కల్పించాలని జేఏసీ సూచించింది. లేకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. జీఓ నం.3 రద్దుతో ఆదివాసీలకు నష్టం జరిగిందని, గిరిజన చట్టాలను సక్రమంగా అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అమలగుడలో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి

**దుంబ్రిగుడ , మార్చి 22 ( మనం న్యూస్ ):** సొవ్వా పంచాయతీ అమలగుడలో సీసీరోడ్డు నిర్మాణం చేయాలని మాజీ సర్పంచి సురేష్ డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులతో ఆ గ్రామంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధిరోడ్డు లేక వర్షకాలంలో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వీధిరోడ్డు నిర్మాణ పనులు అక్కడక్కడ సగం పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు అసౌకర్యం నడును వీధితో గిరిజనులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుం దన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అమలగుడకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టి కష్టాలను తీర్చాలని ఆయన కోరారు సీపీఎం నాయకులు మత్తు మహేష్ సుబ్బారావు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామనవమి మైచర్లపాలెం సీతారాముల కళ్యాణ మహోత్సవ రాట



**చోడవరం, మార్చి 22 ( మనం న్యూస్ ) :** మార్చి 22 మండలంలోని మై చర్లపాలెం గ్రామంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ రాట ఉడువు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈనెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని పాలెం లో కొలువుతీరిన దేవదేవుడు,... సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అంశైన శ్రీరామచంద్రుని కళ్యాణానికి ఊరంతా ఒక్కటై,... ఏకమై ఉత్సవరాటను సర్పంచ్ బూరె మాణిక్యం దంపతుల చేతుల మీదుగా గ్రామ ప్రధాన పురోహితులు పారుపూడి వెంకట సత్యనారాయణ మూర్తి నిర్వహించారు. అనంతరం గ్రామ దేవత, ఇలవేల్పు అయినా శ్రీ కనకదుర్గమ్మ, ఊరు శివారున కొలువుదీరిన అభయాంజనేయుడు, సీతారాముల వారికి శ్రీ సూక్త, పురుష సూక్త విధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంగారమ్మ, మహాలక్ష్మమ్మ, దుర్గమ్మ పేరంటాళ్ళు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

### వేచలంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**దేవరాపల్లి , మార్చి 22 ( మనం న్యూస్ ) :** మండలంలోని వేచలం గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అమ్మ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యం తో జరిగిన ఈ కంటి వైద్య శిబిరంలో 70 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 38 మంది రోగులను కంటి ఆపరేషన్ కు ఎంపిక చేసి బస్సుల్లో శంకర్ ఫౌండేషన్ కు తరలించారు. ఈ శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు రెడ్డి శేషు మాస్టార్ ప్రారంభించారు.

## పోలమాంబ వాకర్ల సంఘం నూతన కార్యవర్గం





- పార్కు అభివృద్ధి కి కృషి
- నూతన అధ్యక్షుడు రుత్తల సన్యాసిరావు

**ఆనందపురం, మార్చి 21 ( మనం న్యూస్ ) :** ఎండాడ ప్రాంతంలోని పోలమాంబ వాకర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు, వాకర్ల సమక్షంలో ఘనంగా నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ కార్యకలాపాలను మరింత చురుకుగా కొనసాగించేందుకు, పార్కు అభివృద్ధి, వాకర్ల సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకొని ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సంఘానికి అధ్యక్షుడిగా ఆనందపురం మండలం గొట్టిపల్లి హై స్కూల్ విశ్రాంతి హెచ్ఎం రుత్తల సన్యాసిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జె.ఎల్. మల్లేశ్వరరావు, కోశాధికారిగా ఎస్. రాంబాబు, ఉపాధ్యక్షుడిగా ఎ. జవహర్, సంయుక్త కార్యదర్శిగా ఎస్. రాజ్‌కుమార్, సహాధ్యక్షుడిగా ఎన్. కృష్ణమూర్తి నాయుడు నియమితులయ్యారు. సలహాదారుగా ఎన్. నీలకంఠం బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా జి. నరసింగరావు, గోపీ, శ్రీరామ్, రాజేష్ రెడ్డి, మురళీకృష్ణ, చిన్నారావు, పి. సన్యాసిరాజు తదితరులు ఎంపికయ్యారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, వాకర్లు హాజరై కొత్త కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రుత్తల సన్యాసిరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి సభ్యుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్కు శుభ్రత, భద్రత, వెలుగుదల వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు నిర్వహించి వాకర్లలో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి జె.ఎల్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ, పార్కు అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని, వాకర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సంఘాన్ని ఐక్యత, సహకారంతో ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశం చివరలో సభ్యులు నూతన కార్యవర్గానికి పూర్తి మద్దతు తెలుపుతూ సంఘ అభివృద్ధికి సహకరించాలని నిర్ణయించారు

## శ్రీకాకుళంలో స్థాయి సంఘాల సమావేశం,పాల్గొన్న ఎమ్మెల్యేకూన రవికుమార్





**శ్రీకాకుళం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 22 :** శ్రీకాకుళం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో జెడ్పీ చైర్మన్ అధ్యక్షతన స్థాయి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో పిఎసిఎస్ లలో జరిగిన అవకతవకలు స్కామ్ లు పట్ల విచారణ చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులుకి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్య మరియు వైద్య రంగాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో అధికారులు తమ తమ విభాగాల ప్రగతిని వివరించగా, పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కూన రవికుమార్ ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రతి పథకం అర్హులందరికీ అందేలా కృషి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధనకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ , జెడ్పీ సీఈఓ,జిల్లా అధికారులు, ఎంపీపీ జడ్పీటీసీ వివిధ విభాగాల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రులుతో కలసి పరిశీలించిన ఎం.పీ

ఒకటి తరువాయి

**అనకాపల్లి , మార్చి 22 ( మనం న్యూస్ ) :** నక్కపల్లిలో ప్రతిష్ఠాత్మక అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత ,గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ,ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ,సీఎం టూర్ కోఆర్డినేటర్ సత్య నారాయణ రాజు ,ఏపీఐ ఐసీ చైర్మన్ మంతెన రామ రాజు , జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జేసీ శౌర్యమన్ పటేల్ , మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదిత రులతో కలిసి సభ స్థలాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీ లించారు. వేదికపై ఏర్పాట్లు, గ్యాలరీలో సదుపా యాలను సమీక్షించి పలు సూచనలు చేశారు. పనుల పురోగతిని సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్ర తా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారిం చారు. శంకుస్థాపన కార్యక్రమానికి కేం ద్ర, రాష్ట్ర మంత్రులు, స్పీకర్, ఎమ్మె ల్యేలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. భారీగా జన సమీకరణ జరిగే నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సీఎంరమేష్ మాట్లాడుతూ సుమారు రూ. 1.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పడనున్న ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్ర అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. లక్ష మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలగనున్నాయని తెలిపారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక భూమిక పోషించనుందని పేర్కొన్నారు.

### నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**శ్రీకాకుళం , మార్చి 22 ( మనం న్యూస్ ) :** నేడు (సోమవారం ) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ జిల్లా పరిషత్ లో నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్ లో Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి



**పాయకరావుపేట, మార్చి 21 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వంలో శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శివదత్ మాట్లాడుతూ ... ఆర్సిలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఈ నెల 23 న నక్కపల్లి మండలం, చందనాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలను కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పారిశ్రామిక పెట్టుబడుల ఆహ్వానంలో భాగంగా నక్కపల్లిలో దేశంలోనే అతి పెద్దదైన గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని చెప్పారు. మొదటి దశలో రూ. 1.35 లక్షల కోట్లు పెట్టుబడులతో 75 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ రెండు విడతల్లో 5,300 ఎకరాల్లో ఏర్పాటు కానున్నదని, తొలి విడతలో 8.2 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నారని 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించడానికి కంపెనీ ప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలలో 6,28 లక్షల ఉద్యోగాలు కల్పించారని శివదత్ తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొల్లు గోవిందు, కొర్ని బద్రి, బోడపాటి జగదీష్, బర్రె సూర్య, బర్రె నాని, మిర్యాల రమణ పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణం భూమి పూజ

## – పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

**పార్వతీపురం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి) మార్చి 22 :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర లోక్ అదాలత్ చైర్మన్ సీ.హెచ్.మానవేంద్రనాధ్ రాయ్ పోర్ట్ఫోలియో(అడ్మినిస్ట్రేషన్) జస్టిస్ టి. రాజశేఖర్ రావు విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భవన నిర్మాణం శంకుస్థాపన కొరకు విచ్చేసిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కోర్టు శంకుస్థాపన భూమి పూజలో పాల్గొన్నారు. కోర్టుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిచవచ్చునని జిల్లా ఎస్పీ అన్నారు. న్యాయ వ్యవస్థ సమాజంలో న్యాయం, సమానత్వం ప్రజల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన మరియు సమర్ధవంతమైన న్యాయసేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో కోర్టు భవనం నిర్మించడం చాలా అవసరమని పేర్కొన్నారు. కొత్త కోర్టు భవనం నిర్మాణం పూర్తయ్యిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ దామోదర్, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కనకలక్ష్మి, జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పిటీజిలకు పిఎం జన్మన్ వర్తించదా..?

## - కమలతోటలో 9 పిటిజి కుటుంబాలకు మంజూరుకానీ పీఎం జన్మన్ పథకం



**అరకులోయ , మార్చి 22 ( మనం న్యూస్ ) :** ప్రధానమంత్రి జన్మన్ యోజన గృహ నిర్మాణం పథకం ఎవరికి వర్తిస్తుంది...?.. ఎవరి ప్రయోజనం కోసం పీఎం జన్మన్ యోజన గృహ నిర్మాణం ప్రభుత్వం చేపడుతున్నారు..?.. గిరిజన ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో పిఎం జన్మన్ పథకం గురించి పూర్తిగా తెలియటం లేదని, మారుమూల గిరిజన గ్రామ పిటిజి కుటుంబాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం మాదల పంచాయతీ కమలతోట గ్రామంలో గిరిజన పిటిజి 9 కుటుంబాలకు ఇప్పటివరకు ప్రధానమంత్రి జన్మాన్ గృహ నిర్మాణం పథకం మంజూరు కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, కమలతోట కాలనీలో సుమారు 10 పి.వి.టి.జి కుటుంబాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క పీఎం జన్మన్ ఇల్లు కూడా మంజూరు కాలేదని తెలుస్తోంది.

అతి వెనుకబడిన గిరిజన పిటిజి వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రకటిస్తున్నప్పటికీ, అవి ఇక్కడ అమలుకావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అరకులోయ మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్లు దూరంలో ఉంటుందన్నా, వీరికి ప్రధానమంత్రి జన్మాన్ గృహ నిర్మాణంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు కాలేదని వారు విచారణ వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు, మండల గృహ నిర్మాణం శాఖ అధికారులు, జిల్లా స్థాయి గృహ నిర్మాణం శాఖ అధికారులు సర్వే చేయకుండా కమలతోట గ్రామానికి విడిచి పెట్టేసారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్షణమే గృహ నిర్మాణం సర్వే నిర్వహించి కమలతోటలో 9 టీజీ కుటుంబలకు పీఎం జన్మన్ గృహ నిర్మాణం పథకం మంజూరు చేయాలని పి.టి.జి లకు గృహ నిర్మాణం తక్షణమే చేపట్టాలని స్థానిక గిరిజన ఆదివాసి గిరిజన గ్రామస్తులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు.



# శ్రీశ్రీ నూకలమ్మ తల్లి అమ్మవారు జాతర మహోత్సవం సందర్భంగా లింగంపేటలో ఎడ్ల పందాలు



**గొలుగొండ , మార్చి 21 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో శ్రీశ్రీ నూకలమ్మ తల్లి అమ్మవారు జాతర మహోత్సవం సందర్భంగా లింగంపేటలో ఎడ్ల పందాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొడమంచిలి వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సలాదుల దేవి ప్రసాద్, టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మరసా వెంకటరమణ, సర్పంచ్ తోకల సంతోష్ , మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, మరసా స్వామి నాయుడు, మరస రమణ తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి ఎడ్ల బండిలతో రైతులు తరగతిలో పోటీల్లో పాల్గొన్నారు.

# కొల్లేరు సరస్సు విధ్వంసాన్ని అరికట్టకపోతే పర్యావరణ వినాశమే!



**విశాఖ , మార్చి 22 ( మనం న్యూస్ ) :** గత 50 సంవత్సరాలుగా తీవ్రమైన విధ్వంసానికి గురవుతున్న కొల్లేరు సరస్సును యుద్ధ ప్రాతిపదికన రక్షించకపోతే పర్యావరణం వినాశనమయ్యే ప్రమాదం ఉందని జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో 1975వ సంవత్సరం నుంచి 2025వ సంవత్సరం వరకు కొల్లేరు సరస్సులో జరిగిన విధ్వంసం, వినాశనం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1000 సంవత్సరాల పాటు అనేక రాజవంశాల పాలనలోనూ, ఆ తరువాత వచ్చిన బ్రిటిష్ వారి పాలనలోనూ చెక్కుచెదర కుండా ఉన్న ఈ సరస్సు 1975వ సంవత్సరం తరువాత తీవ్రమైన విధ్వంసానికి గురవుతోం దన్నారు. ఆనాడు సుమారు 2,22,600 ఎకరాల సుదీర్ఘ విస్తీర్ణంలో ఉండే ఈ సరస్సు ఇప్పుడు పలు ఆక్రమణలు, విధ్వంసాల అనంతరం కేవలం 90,000 ఎకరాలకే పరిమిత మవ్వడం పర్యావరణ ప్రియులకు అత్యంత ఆందోళనకర మన్నారు. గత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రారంభమైన ఈ సరస్సు క్షీణత ఆ తరువాత వచ్చే ప్రభుత్వాల్లో మరింత ఎక్కువైందన్నారు. వై ఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆపరేషన్ కొల్లేరు అనే పేరుతో చేసిన హడావుడి సుప్రీం కోర్టు కళ్లకు గంతలు కట్టడమే తప్ప వాస్తవంగా కొల్లేరు సరస్సును రక్షించే చర్య కాదన్నారు. ఇదే విధంగా కొల్లేరు సరస్సుకు గల సుదీర్ఘ, విస్తారమైన సరిహద్దులను రక్షించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ నాటి, నేటి ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాటిలైట్ ఆధారాలతో సహా దేశంలోని అన్ని వ్యవస్థల అధినేతలకు ఫిర్యాదులు చేస్తున్నా మన్నారు. ఈ భూమి మీద ప్రాణ కోటి మనుగడకు ప్రాణాధారమైన ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షిం చాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఎ చెబుతోందని దాన్ని కూడా మన పాలకులు కాలరాయడం క్షమార్హం కాదన్నారు. కొల్లేరు సరస్సుకు జరుగుతున్న విధ్వంసం వల్ల పక్షుల అంతం మానవ యుగాంతానికి ఆరంభమయ్యే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. దీన్ని అరికట్టేందుకు సమాజంలోని అన్ని వర్గాల వారు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల హర్షదాయకం : ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

**దేవరాపల్లి , మార్చి 22 ( మనం న్యూస్ ) :** యువగళం పాదయాత్రలో భాగంగా గత ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షదాయకమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జాబు క్యాలెండర్ ను విడుదల చేసిన సందర్భంగా నిరుద్యోగ యువతతో కె.కోటపాడు మండల కేంద్రం నుంచి దేవరాపల్లి మండల కేంద్రానికి సుమారు రెండువేల బైక్ లతో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో భారీ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి నిరుద్యోగ యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ తెలుగు యువత మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి నాయుడు ఆధ్వర్యంలో కూటమి అధినేతలకు పాలాభిషేకం చేసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం గర్వనీయమన్నారు. త్వరలో అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో పాటుగా మరిన్ని పథకాలను అమలు చేసి ప్రజలకు చేరువగా నిలుస్తుందన్నారు. పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తూ ప్రపంచ దిగ్గజ పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు నిరంతర కృషి చేస్తుందన్నారు. నక్కపల్లి లో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం సోమవారం జరుగుతున్న కార్యక్రమంలో కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మండల పరిశీలకులు తుదుము సుబ్బారావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కె.కోటపాడు, దేవరాపల్లి పార్టీ మండల అధ్యక్షులు రొంగలి మహేష్, పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు, రెండు మండలాల తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ లో ఆదివాసుల ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రస్తావన లేకపోవడం సరికాదు

**అరకులోయ , మార్చి 22 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండగ పురస్కరించుకుని ప్రకటించిన జాబ్ క్యాలెండర్ 10 వేల 60 ఉద్యోగాల్లో ఆదివాసుల ఉద్యోగ,ఉపాధ్యాయ నియామక పోస్టు ప్రస్తావన లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసులకు అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీశత శాతం రిజర్వేషన్ కనీసం ప్రస్తావన చేయకపోవడం సరికాదని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేయడమేనని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు శత శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక రిజర్వేషన్ చట్టం చేయాలని ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. అరకులోయ గిరిజన సంఘం భవనంలో ఆదివారం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బురిడీ దశరథ్ తో కలిసి పొద్దు బాలదేవ్ విలేఖరులతో మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో శత శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇచ్చినప్పటికీ హామీ అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఆదివాసీ నిరుద్యోగులు గత




మెగా డీఎస్సీలో సుమారు 5 వేల ఉపాధ్యాయ పోస్టులు కోల్పోయారని దీని ఫలితంగా ఆదివాసీ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధిఅవకాశాలుకోల్పోయన్నారు.

ఆదివాసీ నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురియ్యారని ఆదివాసీ ప్రాంతంలో ఐటీడీఏల పరిధిలో ప్రాజెక్ట్ అధికారి పర్యవేక్షణలో ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసి ప్రాంతంలోఆదివాసీ అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదిశగా ప్రయత్నాలు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో ఐదవ షెడ్యూల్ ఆదివాసీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులు లేకపోవడం ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లోఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేసి ఆదివాసీ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని 5వ షెడ్యూల్ ఏరియాలో సర్వ హక్కులు,అధికారాలు ఆదివాసులకు ఉన్నాయని ఉద్యోగ నియామకాల మాత్రం జనరల్ నోటిఫికేషన్ ఇచ్చి గిరిజనేతరులకు ఇవ్వడం ఆదివాసుల హక్కులు చట్టాలు కాలరాయడమేఅవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని శతశాతం రిజర్వేషన్లు కల్పించి డీఎస్సీ ప్రకటించాలని ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామాలు చేపట్టాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# ఉక్కు కర్మాగార శంకుస్థాపనకు నక్కపల్లి తరలి రావాలని ప్రగడ పిలుపు

**అచ్యుతాపురం, మార్చి 22 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మార్చి 23న జరుగనున్న ఉక్కు కర్మాగార శంకుస్థాపన కార్యక్రమానికి ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరే షన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలువు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో పాటు కేంద్ర ప్రభుత్వ మంత్రుల సమక్షంలో నక్కపల్లి వద్ద జరగబోయే ఈ భూమిపూజ కార్యక్రమం ప్రజాబాహుళ్యంతో



విజయవంతం చేయాలని ఆయన ఆదేశం చారు. శంకుస్థాపన కార్యక్రమానికి యల మంచిలి నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ--వార్డు స్థాయి నాయకులు, కమిటీ సభ్యులు, బూత్ బాధ్యులు, కుటమి నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ప్రగడ అందరినీ కోరారు.ప్రగడ మాట్లా డుతూ, నక్కపల్లిలో ఏర్పాటు కాబోయే ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్ర ప్రాంతంలో పారిశ్రామిక పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాలకు శిలాఫలకం లాంటిదని పేర్కొన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు ఈ చారిత్రాత్మక క్షణంలో పార్టీ, ప్రభుత్వాన్ని ఊర్జితంగా మద్దతు పలికేలా నక్కపల్లి వద్దకు తరలిరావాలని ప్రగడ మరోసారి స్పష్టం చేశారు.

# విశాఖ చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

























ఎయిర్ పోర్టులో ఉత్తరాంధ్ర టీడీపీ నేతల ఘనస్వాగతం. రేపు అనకాపల్లి సమీపంలోని నక్కపల్లి వద్ద దేశంలోనే అతిపెద్ద ఆర్సెలర్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్స్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కుమంత్రి కుమారస్వామితో కలిసి కార్యక్రమానికి హాజరు కానున్న మంత్రి లోకేష్. రేపు ఉదయం విశాఖ టీడీపీ కార్యాలయంలో శెట్టిబలిజ నేత దొమ్మేటి వెంకట రెడ్డి జయంతి సభలో పాల్గొననున్న లోకేష్ : ( మనం న్యూస్ )

## కొల్లేరు సరస్సు విధ్వంసాన్ని అరికట్టకపోతే పర్యావరణ వినాశమే : బొలిశెట్టి సత్యనారాయణ

**విశాఖపట్నం , మార్చి 22 ( మనం న్యూస్ ) :** గత 50 ఏళ్లుగా తీవ్రమైన విధ్వంసానికి గురవుతున్న కొల్లేరు సరస్సును యుద్ధ ప్రాతిపదికన రక్షించక పోతే పర్యావరణ వినాశనం తప్పదని జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం నగరంలోని మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో 1975వ సంవత్సరం నుంచి 2025వ సంవత్సరం వరకు కొల్లేరు సరస్సులో జరిగిన విధ్వంసం, వినాశనం అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. వెయ్యి సంవత్సరాల పాటు అనేక రాజవంశాల పాలనలోను, ఆ తరువాత వచ్చిన బ్రిటీష్ వారి పాలనలో చెక్కుచెదరకుండా ఉన్న ఈ సరస్సు 1975వ సంవత్సరం తరువాత విధ్వంసానికి గురవడం ప్రారంభమైందన్నారు. ఆనాడు సుమారు 2,22,600 ఎకరాల సుదీర్ఘ విస్తీర్ణంలో ఉండే ఈ సరస్సు ఇప్పుడు పలు ఆక్రమణలు, విధ్వంసాల అనంతరం కేవలం 90వేల ఎకరాలకే పరిమిత మవ్వడం పర్యా వరణ ప్రియులకు ఆందోళన కలిగిస్తుందని తెలి పారు. గత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రారంభమైన ఈ సరస్సు క్షీణత ఆ తరువాత వచ్చే ప్రభుత్వాల్లో మరింత ఎక్కువైందన్నారు.

# విద్యార్థి ప్రగతికి విశ్వవిద్యాలయమే కేంద్రం

**విశాఖపట్నం , మార్చి 22 ( మనం న్యూస్ ) :** విద్యార్థి ప్రగతికి విశ్వవిద్యాలయమే కేంద్రంగా నిలుస్తుందని ఐఐటి ఢిల్లీ పూర్వ సంచాలకులు ఆచార్య వివిఎస్.రాజు చెప్పారు. ఏయు వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా జియోటెక్నికల్ సొల్యూషన్స్ ఫర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ ఇన్ ప్రోబ్లమేటిక్ గ్రౌండ్ అంశంపై నిర్వహించే రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఏయు సివిల్ ఇంజినీరింగ్ విభాగం, ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ(ఐజిఎస్) విశాఖ ప్రాంతీయ కేంద్రం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా వివిఎస్.రాజు మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో తాను పనిచేసిన ప్రాంతాలో గమనించి నేల స్వభావం, నిర్మాణాలు, తీసుకున్న నిర్ణయాలు, కీలక పరిణామాలను వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తాను చదువుకొని పొందిన జ్ఞానం తనను నేడు ఈ స్థానంలో నిలిపిందన్నారు. ఏయు విసి ఆచార్య జిపి.రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణీకరణ నేపథ్యంలో నిర్మాణ రంగంలో అనేక సాంకేతిక మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. వర్తమాన సాంకేతికత అంశాలను కరికులంలో భాగం చేస్తామన్నారు. ప్రత్యేకమైన కోర్సులను ఆన్‌లైన్ విధానం, ఎవిటిఇఎల్‌లో అందించాలన్నారు. నేలను సంరక్షించుకోవడం ఎంతో అవసరమన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి, ఐజిఎస్ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్, సదస్సు కన్వీనర్ ఆచార్య సిఎన్‌వి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక స్వభావం, లక్షణాలు కలిగిన నేలల్లో నిర్మాణాలపై నిపుణులు విలువైన సూచనలు అందించే వేదికగా ఈ వర్క్‌షాప్



నిలుస్తుందన్నారు. ఈ సదస్సు కోసం 260 మంది ప్రతినిధులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మెత్తటి బంకమట్టి నేలలు, ద్రవీకరణకు గురయ్యే నేలలు, విస్తరణ స్వభావం గల నేలల వంటి సమస్యాత్మక నేలల గురించి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, నేల స్వభావానికి అనుగుణంగా తగిన గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ పద్ధతులను లేదా పునాదుల నమూనాలను రూపొందించాలని చెప్పారు. సదస్సు సమన్వయకర్త ఆచార్య పివివి.సత్యనారాయణ మాట్లాడుతూ, దేశ బడ్జెట్‌లో రూ.12 లక్షల కోట్లు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించాయన్నారు. ప్రాధాన్యత కలిగిన అంశంపై నిపుణులతో ప్రత్యక్షంగా జ్ఞానాన్ని పంచే వేదికగా సదస్సును తీర్చిదిద్దామన్నారు. ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అనీల్ జోసెఫ్ మాట్లాడుతూ, ఏయుతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. జియో టెక్నికల్ సొసైటీ సేవలు ప్రత్యేకతను వివరించారు. సమస్యాత్మక నేలలు, వాటిలో నిర్మాణంలో చేపట్టాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ కార్యదర్శి ఎపి.సింగ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం నిపుణుల ప్రత్యేక ప్రసంగాలను ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.

# ఏయులో అంతర్జాతీయ ఫుడ్ ఫెస్టివల్



**విశాఖపట్నం , మార్చి 22 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బీచ్ రోడ్డులోని ఏయు కన్వెన్షన్ సెంటర్ వేదికగా 'అంతర్జాతీయ విద్యార్థుల ఫీస్ట్ ఫెస్ట్'ను ఘనంగా నిర్వహించారు. ఈ ఫెస్ట్‌ను డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ ఎస్.దివాకర్, ఏయు విసి ఆచార్య జిపి.రాజశేఖర్ ప్రారంభించారు. 40 దేశాల నుండి వచ్చిన విద్యార్థులు మొత్తం 38 స్టాళ్లను ఏర్పాటు చేసి వారి దేశాల ప్రత్యేక వంటకాలను వడ్డించగా, ఏయు ఫుడ్ సైన్స్ విభాగం విద్యార్థులు మరో 18 స్టాళ్ల ద్వారా భారతీయ రుచులను అందించారు. ఈ ఫెస్టివల్‌లో ఇథియోపియా సంప్రదాయ కాఫీ, ఆఫ్ఘన్ కాబూలి పలావ్, జోర్డాన్ షవర్మ, నేపాల్ మోమోలు, మారిషస్ ధోలి పూరి వంటి వైవిధ్యమైన వంటకాలు ఆహార ప్రియులను నోరూరించాయి. విద్యార్థులు తమ సంప్రదాయ వస్త్రధారణలో మెరుస్తూ తమ దేశాల వారసత్వాన్ని చాటిచెప్పారు. విశాఖ వాసులు భారీ సంఖ్యలో తరలివచ్చి వివిధ దేశాల వెజ్, నాన్-వెజ్ రుచులను ఆస్వాదించారు. ఈ సందర్భంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ ఎస్.దివాకర్, ఏయు విసి ఆచార్య జిపి.రాజశేఖర్ ప్రపంచం ఒక కుగ్రామంగా మారిందని, ఇలాంటి వేదికలు భిన్న దేశాల సంస్కృతులను, ఆహారపు అలవాట్లను అర్థం చేసుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ నెల 26న విదేశీ విద్యార్థుల సాంస్కృతిక ఉత్సవం నిర్వహిస్తామని విసి ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ విద్యార్థుల విభాగం డీన్ ఆచార్య ఎస్.పాల్ డగ్లస్, ఇతర అధ్యాపక బృందం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

# అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

**అనకాపల్లి , మార్చి 22 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మ వారిని ఆదివారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. అమ్మవారి కొత్త అమావాస్య వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. ఈ సందర్భం గా రాష్ట్ర హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోం మంత్రి అనితకు ఆలయ అధికారులు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితరులు ఘన స్వాగతం పలికారు. అమ్మ వారి సన్నిధిలో దర్శనం అనం తరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికా రులు మంత్రి అనిత కు అమ్మవారి చిత్రపటాన్ని బహూ కరించి, తీర్థప్రసాదాలు సమర్పిం



చారు. నెల రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతున్న నూకాంబిక అమ్మవారి జాతరకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండగా, వారి సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అనిత క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడి, ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను, దేవాదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, సహాయ కమిషనర్ ఈఓ వై. శ్రీధర్, ఏపీయుఎఫ్ డిసి ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, ధర్మకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.